క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం


దాతకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందిస్తున్న ఆలయ అధికారులు

ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై నిత్యాన్నదానానికి ఏలూరుకు చెందిన మద్దుల శ్రీనివాస్ ఆలయ అధికారులను కలిసి సాయి చైతన్య, వాసవి పేరిట రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం ఇవ్వగా.. దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

ఆహ్లాదకరంగా 'హై టీ'


విద్యార్థినులకు బహుమతి అందిస్తున్న కలెక్టర్, జేసీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం హై టీ కార్యక్రమం చక్కని ఆహ్లాదకరం వాతావరణంలో నిర్వహించారు. పలువురు జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని జిల్లా కలెక్టర్ కే. వెట్రిసెల్వి దంపతులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఉల్లాసపరిచాయి. కార్యక్రమంలో ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జేసీ పి.ధాత్రిరెడ్డి, ఏఎస్పీ స్వరూపా రాణి, డీఆర్‌ఓ డి.పుష్పమణి, డీఎఫ్‌ఓ రవీంద్ర దామ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులకు బయో డైవర్సిటీపై నిర్వహించిన పోటీల్లో వక్తృత్వ విభాగంలో ఏస్ ఈఎస్‌డీఎం స్కూల్‌కు చెందిన వై.దివ్యశ్రీ, శార్వాణి స్కూల్ చెందిన టి.హాస్య సుమ, గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్‌కు చెందిన పి.జెస్సికా, డిబేట్ కాంపిటీషన్లో కేకేఆర్ గౌతమ్ స్కూల్ చెందిన పి.ఎలిష, కస్తూరిబా స్కూల్‌కి చెందిన బి.శ్వేత, లిటిల్ బడ్స్ స్కూల్‌కి చెందిన పి.ఎలీషా, షార్ట్ ఫిలిం విభాగంలో పల్లెర్లమూడి జెడ్పీ హైస్కూల్‌కి చెందిన పి.మౌనిక, శర్వాణి స్కూల్‌కి చెందిన డి.కుసుమ, కైకరం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన బి.దేవి నాగలక్ష్మిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. వీరికి కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రి రెడ్డి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలికలకు మెమెంటోలను అందించారు.

మాలల హక్కుల సాధనకు పోరాటం


మాలమహానాడు నూతన నాయకులతో అనిల్ బాబు

ఏలూరు (టూటౌన్): మాలల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి అనిల్ బాబు అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాలమహానాడు నగర, మండల నాయకులను నియమించారు. ఏలూరు నగర కార్యదర్శిగా బట్టు శ్రీకాంత్, ఏలూరు మండల ప్రెసిడెంట్‌గా నక్కారవికుమార్, ఏలూరు జిల్లా మాలమహానాడు ఎంప్లాయ్ విభాగం అధ్యక్షుడిగా బట్టు రంగారావులను నియమిస్తూ అనిల్ బాబు నియామక పత్రాలను అందజేశారు. సమాజంలో ఎస్సీలపై జరిగే అన్యాయాలపై పోరాడతామని, మాలల అభివృద్ధికి, మాలల హక్కుల కోసం ఉద్యమించాలని అనిల్‌బాబు అన్నారు. ఈ నెల 17న ఏలూరులో జరిగే మాలజాతి యోధుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే చైతన్య ర్యాలీకి మాలమహానాడు మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయతం చేయాలని పిలుపునిచ్చారు. మాల మహానాడు ఏలూరు అధ్యక్షుడు పెనుమాలు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నిడిగట్టు పద్మారావు, కారే మరియదాసు, ఏలూరు మండల సెక్రెటరీ కర్రి శంకర్, రాగోలు సురేష్, కాలే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాల కట్టడికి చర్యలు


తహసీల్దార్ సుమతి

దెందులూరు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దెందులూరు మండలంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే కోళ్ల వ్యర్థాల నిలుపుదలకు చర్యలు తీసుకున్నామని తహసీల్దార్ బి.సుమతి తెలిపారు. గురువారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ నీటిలో కాలుష్యం, తద్వారా ప్రజారోగ్యం, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు సత్యనారాయణపురం వంతెన, సీతంపేట, గుండుగొలను, పోతునూరు, కొవ్వలి వద్ద ఆయా గ్రామ వీఆర్‌ఓలు, వీఆర్ఏలను టీమ్‌లుగా ఏర్పాటు చేశామన్నారు. కోళ్ల వ్యర్థాలను ప్రోత్సహించడం, సహకరించడం చట్టరీత్యా నేరమని తహసీల్దార్ సుమతి హెచ్చరించారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం



ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం అంబరాన్ని తాకింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోలీసు శునకాలు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ శకటాలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. మాజీ సైనికులను సత్కరించారు.

– సాక్షి ఫొటో గ్రాఫర్ / ఏలూరు


హర్‌ఘర్ తిరంగా నృత్యం చేస్తున్న విద్యార్థులు




కర్రలతో కలిపిండి విద్యార్థుల విన్యాసాలు


సాంస్కృతిక కార్యక్రమాల్లో సెయింట్ థెరిస్సా విద్యార్థులు


పోలీస్ శకటం, భరతమాత వేషధారణలో గోపన్నపాలెం విద్యార్థిని

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

- అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవం
- అమరవీరుల త్యాగాలను స్మరించిన నాయకులు



ఏలూరు (టూటౌన్): మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతారామ్


ఏలూరు (టూటౌన్): విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన దృశ్యం


ఏలూరు (టూటౌన్): నగరపాలక సంస్థలో జెండా ఎగుర వేస్తున్న మేయర్ నూర్జహాన్

ఏలూరు (టూటౌన్): 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఏలూరు నగరంలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని నాయకులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక కార్పొరేషన్ ఆవరణలో మేయర్ షేక్ నూర్జహాన్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులు 31 మందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కంప్యూటర్ ఆపరేటర్ మల్లేశ్వరికి ట్రై సైకిల్ అందజేశారు. కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్ బాబు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, అదనపు కమిషనర్ చంద్రయ్య మాట్లాడారు.

బీజేపీ కార్యాలయంలో..

అశోక్ నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్ అధ్యక్షతన జరిగిన వేడుకలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దాన భాస్కరరావు, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ చైతన్య, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కుసుమకుమారి, నాగం శివ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

ఆర్ఆర్‌పేటలోని స్ఫూర్తి భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నేటికీ పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, నాయకులు బండి వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, కొండేటి బేబి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఆర్ఆర్‌పేట ఎన్టీఆర్ పార్కు వద్ద ది.జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎస్ఎంవీ సుబ్బారావు, బి.పెద్దిరాజు జాతీయ నాయకులకు నివాళులర్పించారు.

మాజీ సైనిక ఉద్యోగుల సంఘ భవనం ప్రారంభం

స్థానిక కోటదిబ్బలో ఏలూరు జిల్లా మాజీ సైనిక ఉద్యోగుల సంఘ భవనాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రారంభించారు. అమర జవాన్ స్థూపం వద్ద నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కె.వేణుబాబు, జిల్లా మాజీ సైనిక సంఘం గౌరవ అధ్యక్షుడు వాసుకీ శర్మ, అధ్యక్షులు కేతినీడి భాస్కర్‌రావు, గారపాటి బ్రహ్మానందం చౌదరి, ప్రధాన కార్యదర్శి పీబీ రమేష్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ఏలూరు బార్ అసోసియేషన్‌లో..

ఏలూరు బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు కోనే సీతారామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముగ్గురు సీనియర్ న్యాయవాదులు బి.సీతారామారావు, బీవీజీకే సుబ్బారావు, పెమ్మరాజు దినకర్‌లను బార్ అసోసియేషన్ తరుపున జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ సత్కరించారు. వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ కోనే రామ మోహనరావు జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు ఒక వీల్ చైర్‌ను కోర్టుకు వచ్చే వికలాంగులు, వృద్ధుల సౌకర్యార్థం బహూకరించారు. బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ తిగిరిపల్లి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళారూపాలు ప్రదర్శించిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు. సీఐటీయూ కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేశారు.

ఇ చలానాల నుంచి విముక్తి కల్పించండి

పాతబస్టాండ్ సెంటర్ దగ్గర త్రిచక్ర ఆటో స్టాండ్ డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక నిర్వహించారు. నాయకులు జె.గోపి, బి.సూరిబాబు, సీహెచ్ అమర్‌కుమార్, బి.చంద్రశేఖర్ మాట్లాడారు. ఏలూరు నగరంలో సీసీ కెమేరాల ద్వారా ఆటోలపై విధించిన ఇ చలానాలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

● వట్లూరులోని విద్యుత్ స్టోర్స్‌లో ఏఈ జి.మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో రిటైర్డ్ ఫోర్‌మెన్ చిలకలపల్లి కట్లయ్య మాట్లాడారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ సమానంగా అందినప్పుడే అమరవీరుల త్యాగాలకు విలువ ఉంటుందని తెలిపారు.

సమరయోధుల పోరాట పటిమే స్ఫూర్తి

ఏలూరు టౌన్: ఏలూరు సర్వజనాసుపత్రి ప్రాంగణంలోని జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ హాజరయ్యారు. పలు సాంస్కృతిక, ఆటలు పోటీల్లో విజేతలైన ఉద్యోగులు, విద్యార్థినులకు అంబికా కృష్ణ, బీవీ కృష్ణారెడ్డిల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట పటిమలను స్ఫూర్తిగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం రెడ్ క్రాస్‌లో రక్తదాతలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి కేబి సీతారాం, డాక్టర్ వరప్రసాద రావు, రెడ్ క్రాస్ ఏఎన్ఎం నర్సింగ్ ఇన్‌స్టిట్యూట్ చైర్ పర్సన్ బి.పద్మజావాణి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యుత్ భవన్‌లో ఈపీడీసీఎల్ ఏలూరు సర్కిల్ ఎస్ఈ పి.సాల్మన్‌రాజు జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేశారు. సీనియర్ అకౌంట్స్ అధికారి కె.సత్యకిషోర్ తదితరులు పాల్గొన్నారు. సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్లో ప్రిన్సిపాల్ సాయికుమారి శంకర్ జెండా ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థులు అతిథులకు గౌరవవందనం సమర్పించారు. జాతీయ జెండా రంగులతో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. లక్ష్మీవారపుపేట ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు 125 అడుగుల జాతీయ జెండాను నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు భరతమాత, భగత్‌సింగ్, మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైఎంహెచ్ఏ హాలులో హిందూ యువజన సంఘం అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. సంఘ నాయకులు వేమా కోటేశ్వరరావు, మజ్జి సూర్యకాంతరావు తదితరులు పాల్గొన్నారు. సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో పర్యావరణ నియంత్రణ బోర్డుతో కలిపి సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద, అంజుమన్ ముహాఫిజుల్ ఇస్లాం సంస్థ హాలులో, కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, రామకృష్ణాపురం సాహిత్య మండలిలో, గాంధీనగర్‌లోని న్యూజనరేషన్ పాఠశాలలో, ఆదివారపుపేట శ్రీ షిర్డీ సాయి ప్రేమ మందిరంలో, ఏలూరు జిల్లా పారా మిలటరీ మాజీ సైనికుల ఆధ్వర్యంలో, ఏఎస్ఆర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందాలి


ఏలూరు రూరల్ : జెండా వందనం చేసిన ఎంపీపీ, అధికారులు

ఏలూరు రూరల్ : పేదలకు సంక్షేమ ఫలాలు అందాలని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన జెండా అవిష్కరించి మాట్లాడారు. ఎంపీడీఓ బి.ప్రణవి, ఈఓపీఆర్డీ ఎం సరళ కుమారి జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


ఏలూరు (ఆర్ఆర్‌పేట): సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్లో జాతీయ జెండా రంగులతో విద్యార్థుల ప్రదర్శన


ఏలూరు (ఆర్ఆర్‌పేట): 125 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఆర్‌డీజీకే విద్యార్థులు


ఏలూరు (ఆర్ఆర్‌పేట): వైఎంహెచ్ఏలో వివిధ పోటీల్లో గెలుపొంది బహుమతులు అందుకున్న చిన్నారులు


ఏలూరు టౌన్ : విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న పోలీసు డాగ్స్ విన్యాసాలు


స్వాతంత్ర్య దినోత్సవంలో మార్చ్ ఫాస్ట్ చేస్తున్న పోలీసులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం పోలీసు శాఖ నిర్వహించిన డాగ్ షో సభికులను ఆకట్టుకుంది. పోలీసు శునకాలు రాకీ, బుల్లెట్, యోధ ప్రదర్శించిన విన్యాసాలు అలరించాయి. పరేడ్ గ్రౌండ్స్‌లో ఉంచిన బాంబుల బ్యాగ్‌లను కనుగొనడం, అగ్నిప్రమాద సమయంలో అగ్నిలోకి దూకి రాకీ చేసిన సాహస కృత్యాలు అబ్బురపరిచాయి. నేరం జరిగిన ప్రాంతంలో దొరికిన వస్తువులను బట్టి నిందితులను పట్టుకోవడం వంటి ఘటనలను శునకాలు ప్రదర్శించాయి. శునకాల శిక్షణ అందించిన సుగుణారావు, రాఘవేంద్రరావు, శ్రీనివాసు, రాజులను మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులు అభినందించారు. తొలుత రాకీ ముఖ్యఅతిథి మంత్రి కొలుసు పార్థసారధికి సెల్యూట్ చేసి, పుష్పగుచ్ఛం అందజేసింది.

మాజీ సైనికులకు సత్కారం

వివిధ యుద్ధాల్లో పాల్గొన్న పలువురు సైనికులను మంత్రి కొలుసు పార్థసారధి సత్కరించారు. వీరిలో ఏలూరు శాంతి నగర్‌కు చెందిన దేవినేని భాస్కరరావు, లింగపాలెంకు చెందిన అన్నపనేని అచ్యుతరావు, భీమడోలు మండలం నాగులపల్లికి చెందిన అక్కినేని సంజీవరావు, దుగ్గిరాలకు చెందన శ్రీధర్, పెదవేగి మండలం జగన్నాథపురానికి చెందిన ఆర్మీ సిపాయి జాన్ సుందరం భార్య ఆర్ శాంతకుమారిలు ఉన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో 2023లో పద్మశ్రీ అవార్డు పొందిన అబ్బారెడ్డి నాగేశ్వరరావును సైతం మంత్రి సత్కరించారు.

పెరేడ్ పెర్ఫార్మర్స్‌కు జ్ఞాపికలు

పెరేడ్ కమాండర్ ఆర్మడ్ రిజర్వు డీఎస్పీ వీజీ శ్రీహరిరావు సారథ్యంలో అతిథులకు ఆర్మడ్ రిజర్వు, సివిల్ పోలీస్, సివిల్ మహిళా పోలీస్, సివిల్ విమెన్ పోలీస్, హోమ్ గార్డ్స్, ఎన్‌సీసీ బాలుర, ఎన్‌సీసీ బాలికల కంటింజెంట్ బృందాలు గౌరవ వందనం చేశాయి. మార్చ్ ఫాస్ట్‌లో పెరేడ్ బెస్ట్ పెర్ఫార్మర్స్ ఎన్‌సీసీ బాలికల, ఏఆర్, సివిల్ పోలీస్ కంటింజెంట్స్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులు పొందాయి. వీరికి మంత్రి పార్థసారథి జ్ఞాపికలను అందజేశారు.

స్టాల్స్ సందర్శించిన అతిథులు

వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, మెప్మా, మత్స్య, పశు సంవర్థక, సమీకృత గిరిజనాభివృద్ధి, మైక్రో ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, విభిన్న ప్రతిభావంతులు, విద్య, బ్యాంకింగ్ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని ప్రదర్శించారు. ఐసీడీఎస్ మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రథమ, విద్య శాఖ ద్వితీయ, మత్స్యశాఖ తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఆయా శాఖాధికారులకు మంత్రి పార్థసారధి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 3511 మహిళా గ్రూపులకు రూ.284.69 కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశారు.

ఉపకరణాల పంపిణీ

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 19 మంది దివ్యాంగులకు రూ.8.5 లక్షలతో ల్యాప్ టాప్‌లు, ముగ్గురు దివ్యాంగులకు రూ.51 వేల విలువైన 3 టచ్ ఫోన్లు పంపిణీ చేశారు. పలువురు దివ్యాంగులకు మంత్రి పార్థసారధి కృత్రిమ అవయవాలు స్వయంగా అమర్చారు.